TGTEL/25/A0827

# ప్రజా దివాస్

తెలుగు దినపత్రిక

prajadivvs57@gmail.com

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా.. ? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా ... ? అయితే రండి ... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9000281049

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టల్‌లు కావలెను...

సంపుటి : 3 సంచిక : 244 | బుధవారం 26-08-2026 | ఎడిటర్: ఎస్ ఎన్ మౌనిక | పేజీలు : 8 వెల 3 /-

## ప్రాజెక్టులపై సీఎం రేవంత్

# కీలక ఆదేశాలు

రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యం















- టీడీఆర్‌పై ప్రతి వారం సమీక్ష
- మూసీ ప్రాజెక్టు కోసం భూసేకరణ వేగవంతం
- ల్యాండ్ పూలింగ్‌పై స్పష్టమైన విధానం
- ఎఫ్టీఎల్, బఫర్ జోన్, అసైన్డ్ భూములపై స్పష్టత

హైదరాబాద్: మూసీ ప్రాజెక్టు ఫేజ్–2కు వీలైనంత త్వరగా టెండర్లు పిలవాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. మంచిరేవుల ఓంకారేశ్వర ఆలయానికి వెంటనే టెండర్లు పిలవాలని, కొత్వాల్‌గూడ బర్డ్ పార్క్‌కు మరింత ప్రచారం కల్పించాలన్నారు. ప్రాజెక్టులకు తక్కువ వడ్డీ రుణాలపై మున్సిపల్ కమిషనర్లు దృష్టి సారించాలని ఆదేశించారు. టీడీఆర్‌పై ప్రతివారం సమీక్ష జరగాలన్నారు. మూసీ ప్రాజెక్టు కోసం భూసేకరణ వేగవంతం చేయాలని పేర్కొన్నారు. ల్యాండ్ పూలింగ్‌పై స్పష్టమైన విధానం రూపొందించాలన్నారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్, అసైన్డ్ భూములపై స్పష్టమైన విధానం ఉండాలని సీఎం సూచించారు.

- మూసీ ఫేజ్-2కు త్వరగా టెండర్లు
- మంచిరేవుల ఓంకారేశ్వర ఆలయానికి వెంటనే టెండర్లు
- కొత్వాల్‌గూడ బర్డ్ పార్క్‌కు విస్తృత ప్రచారం
- ప్రాజెక్టులకు తక్కువ వడ్డీ రుణాలపై దృష్టి
- టీడీఆర్‌పై ప్రతి వారం సమీక్ష
- మూసీ ప్రాజెక్టు కోసం భూసేకరణ వేగవంతం

## విమాన పైలట్లకు ఇకపై ఏటా

# డోప్ టెస్టులు..!



- పైలట్లకు ఇకపై ఏటా డోప్ టెస్టులు!
- ప్రతి పైలట్‌కు ఏడాదికి ఒకసారి పరీక్ష నిర్వహించే ప్రతిపాదన
- ప్రస్తుతం 10% పైలట్లకే డోప్ టెస్టులు
- నిబంధనలను మరింత కఠినతరం చేసే దిశగా డీజీసీఏ
- విమాన భద్రతను దృష్టిలో పెట్టుకుని తుది నిర్ణయం
- ఎయిర్ ఇండియా పుకెట్--ఢిల్లీ ఘటనపైూాాxదీ దర్యాప్తు
- ఘటనలో 17 మందికి గాయాలు
- పైలట్-ఇన్-కమాండ్‌కు డోప్ టెస్ట్‌లో పాజిటివ్

2లో

## బీసీల ఆత్మగౌరవ పరిరక్షకుడు చంద్రబాబు: మంత్రి అచ్చెన్నాయుడు

బీసీలకు రాజకీయ, ఆర్థిక సాధికారత కల్పించిన ఘనత టీడీపీదే

- అవినీతి కేసుల విచారణను కక్షసాధింపుగా చిత్రీకరించడం తగదు
- గత ప్రభుత్వంలో బీసీ రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించి అన్యాయం
- బీసీల హక్కుల పరిరక్షణకు చివరివరకు న్యాయపోరాటం చేస్తాం



**మంగళగిరి, ఆగష్టు 25**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బీసీల ఆత్మగౌరవ పరిరక్షకుడిగా చరిత్రలో నిలిచిపోతారని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్టీఆర్ కాలం నుంచి నేటి వరకు బలహీన వర్గాలకు రాజకీయ, ఆర్థిక, సామాజిక అవకాశాలు కల్పించడంలో తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ ముందుందని పేర్కొన్నారు.

పేజి 2లో ▶

## ఏపీ లోకాయుక్తగా జస్టిస్ మల్లిఖార్జునరావు ప్రమాణ స్వీకారం

- లోక్ భవన్ దర్బార్ హాల్ లో ఘనంగా కార్యక్రమం
- ప్రమాణం చేయించిన గవర్నర్ అబ్దుల్ నజీర్
- హాజరైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు, ఉన్నతాధికారులు



2లో

## వెలిగొండ జలసిరులు -- అభివృద్ధికి రెక్కలు: సీఎం చంద్రబాబు

- 30 ఏళ్ల నాటి సంకల్పం నేడు సాకారం
- ఈ నెల 31న వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభం
- ఫేజ్-1 ద్వారా కృష్ణా జలాల విడుదల
- ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం



2లో

**అమరావతి, ఆగష్టు 25**

ఎన్నో అవాంతరాలు, సవాళ్లను అధిగమించి భగీరథ ప్రయత్నంతో వెలిగొండ ఫేజ్–1ను పూర్తి చేసి కరువు నేలకు కృష్ణమ్మ జలాలను అందించబోతున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు.



## పట్టణాభివృద్ధికి ఏపీ - యూకే కీలక ఒప్పందం

- అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- రూ.40 వేల కోట్ల పనులకు ఆధునిక సాంకేతికత
- సుస్థిర పట్టణాభివృద్ధి, మొబిలిటీ రంగాల్లో సహకారం
- మున్సిపల్ శాఖ - యూకే ప్రభుత్వాల మధ్య ఎంఓయూ

**అమరావతి, ఆగష్టు 25**

ఆంధ్రప్రదేశ్ పట్టణాభివృద్ధి, మౌలిక వసతుల కల్పనలో అంతర్జాతీయ సహకారం కోసం రాష్ట్ర ప్రభుత్వం, యూకే ప్రభుత్వం మధ్య మంగళవారం అమరావతిలో కీలక అవగాహన ఒప్పందం కుదిరింది.

పేజి 2లో ▶

### మీ పోరాటానికి నా

# సెల్యూట్..

కేంద్ర ప్రభుత్వాన్నే గడగడలాడించింది ఈ తరం జెన్ జీ : హరీశ్ రావు



2లో

- లక్ష మంది విద్యార్థుల జీవితాలతో రేవంత్‌రెడ్డి చెలగాటం ఆడుతున్నారని ఆరోపణ
- నీట్ ప్రశ్నాపత్రం లీకేజీపై జెన్ జీ ఉద్యమాన్ని గుర్తుచేసిన హరీశ్‌రావు
- జెన్ జీ పోరాటంతో కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గిందని వ్యాఖ్య
- విద్యార్థులు టెర్రరిస్టులా? అంటూ పోలీసుల తీరుపై ప్రశ్న

## విద్యార్థుల ఫీజు బకాయిలు చెల్లించేవరకు భాజపా పోరాటం: ఎంపీ ఈటల

- హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.



2లో

## ఉద్యోగాల కల్పనే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి మండిపల్లి

- 10,060 పోస్టులతో జాబ్ క్యాలెండర్ విడుదల
- నాలుగు దశల్లో ఉద్యోగాల భర్తీ ప్రక్రియ
- డీఎస్సీ ద్వారా 2,991 ఉపాధ్యాయ పోస్టులు
- యువత అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

**తాడేపల్లి, ఆగస్టు 25**

రాష్ట్రంలోని నిరుద్యోగ యువత కలలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సాకారం చేస్తున్నారని రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. 10,060 పోస్టులతో జాబ్ క్యాలెండర్––2026 విడుదలకు ప్రభుత్వం ఆమోదం తెలపడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తోందని చెప్పారు. నాలుగు దశల్లో ఉద్యోగాల భర్తీ చేపట్టేందుకు నిర్ణయం తీసుకున్నామని, సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో పలు ఉద్యోగాల నోటిఫికేషన్లు వెలువడనున్నాయని పేర్కొన్నారు.



2లో

## భారత వ్యతిరేకి మమ్దానీతో రేవంత్ భేటీ ఎందుకు?

- రేవంత్ అమెరికా పర్యటనపై కేంద్రంపై చేసిన వ్యాఖ్యలు అర్థరహితం
- కేంద్ర అనుమతి లేకుండానే అమెరికా పర్యటనకు ఏర్పాట్లు
- అర్హతలేని వ్యక్తులను కలవాలని సీఎం నిర్ణయించుకున్నారని ఆరోపణ
- విదేశాంగశాఖ అనుమతి నిరాకరణకు రాజకీయాలు ఆపాదించడం సరికాదు
- పాక్‌కు అనుకూలంగా ఉండే మమ్దానీని కలవడం ఎందుకని ప్రశ్న
- విదేశాల్లో సీఎంల భేటీలను విదేశాంగశాఖ



2లో

## బయటికొచ్చిన వీడియోలు కొన్ని మాత్రమే: జోగి రమేశ్ కోడలు మేఘన



2లో

TGTEL/25/A0827
ప్రజా దివాస్
తెలుగు దినపత్రిక
26-08-2026

# సంపాదకీయం

## బీసీల అగ్రపథం.. చంద్రబాబు సంకల్పం

'జనాభాలో ఎక్కువ సంఖ్యలో ఉన్న అణగారిన వర్గాలకు రాజ్యాధికారమే అసలైన లక్ష్యం కావాలి, అప్పుడే నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుంది' అని చెప్పిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బాటలో నడుస్తున్నారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు. బలహీన వర్గాలకు కేవలం ఆర్థిక సాయం మాత్రమే సరిపోదని, నిర్ణయాలు తీసుకునే చట్టసభల్లో తగిన ప్రాతినిధ్యం ఉన్నప్పుడే వారి హక్కులు, రక్షణ చట్టాలు సరిగ్గా అమలవుతాయనేది ఆయన భావన. అందుకే చంద్రబాబు అధికారంలో ఉన్న ప్రతిసారీ బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ, సామాజిక ప్రాధాన్యమిస్తూ వస్తున్నారు. తాజాగా స్థానిక సంస్థల్లో బీసీలకు దూరమైన 34శాతం రిజర్వేషన్ల కల్పనకు నడుం బిగించారు. జగన్ ప్రభుత్వం కుట్రపూరిత రాజకీయాలకు స్థానిక సంస్థల్లో దూరమైన 16,800 పదవులు బీసీలకు అందజేసేలా చంద్రబాబు చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు.

ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించిన 1983 నుంచి నేటి వరకూ టీడీపీ ప్రభుత్వం బడుగు, బలహీనవర్గాలను రాజ్యాధికారంలో భాగస్వామ్యం చేస్తూ వస్తున్నది. బీసీలకు రిజర్వేషన్ల ప్రక్రియలో కీలకమైన రాజకీయ విప్లవానికి ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, జడ్పీటీసీ, ఎంపీటీసీ, మున్సిపాలిటీ ఎన్నికల్లో బీసీలకు 20శాతం ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్లను అమలు చేశారు. ఎన్టీఆర్ అందజేసిన ప్రోత్సాహంతో దివంగత నేత కింజరాపు ఎర్రన్నాయుడు, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మాజీ డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి, యనమల రామకృష్ణుడు, తెలంగాణకు చెందిన దేవేందర్‌గౌడ్ సహా ఎందరో బీసీ నేతలు పాలనలో నూతన ఒరవడులు సృష్టించారు. వారే కాకుండా, స్థానిక సంస్థల్లోనూ బీసీ నాయకత్వం భళా అనిపించుకుంది.

ఎన్టీఆర్ స్ఫూర్తితో తెలుగుదేశం పార్టీ, ప్రభుత్వ పగ్గాలు అందుకున్న చంద్రబాబునాయుడు మొదటి నుంచి బీసీలను అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందేలా ప్రోత్సహిస్తూ వస్తున్నారు. 1987లోనే ఎన్టీఆర్ బీసీలకు 27శాతం రిజర్వేషన్లు అమలు చేస్తే, చంద్రబాబు ఆ సంఖ్యను 34శాతానికి పెంచారు. ఆనాడు బీసీల రాజకీయ ప్రాధాన్యానికి తీసుకున్న నిర్ణయం మరెందరో బీసీ నేతలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యమయ్యే అవకాశం కలిగించింది. తరవాత వచ్చిన ప్రభుత్వాలు కూడా బీసీలకు 34శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ వచ్చాయి. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్... నా బీసీలంటూనే విశ్వాస ఘాతుకానికి పాల్పడ్డారు. బీసీలు ఎప్పుడూ టీడీపీ పక్షమేనని వారిపై జగన్ కక్షగట్టారు. రాజకీయంగానే కాకుండా ఆర్థికంగా మేలు చేసే 'ఆదరణ' వంటి పథకాలను కూడా రద్దు చేశారు. బీసీ సబ్‌ప్లాన్ నిధులను పక్కదారి పట్టించారు. ముఖ్యంగా బీసీలకు రాజకీయ అండదండలు అందజేసే స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లకు 10శాతం మేర కోత పెట్టారు.

ఎన్నికల సమయంలో నారా లోకేశ్ తన పాదయాత్రలో బీసీల సమస్యల పరిష్కారానికి భరోసా ఇస్తూ వచ్చారు. జగన్ అసమర్థ, కక్షపూరిత పాలనతో విసిగివేసారిన బీసీలు... చంద్రబాబునాయుడు నేతృత్వంలోని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వానికి అండగా నిలిచారు. చరిత్రలో కనీవినీ ఎరుగని విజయమిచ్చారు. అధికారంలోకి వచ్చిన సీఎం చంద్రబాబు... బీసీలను అన్ని రంగాల్లో ముందంజలో నిలిపేలా నిర్ణయాలు తీసుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా బడ్జెట్‌లో ఇవ్వనన్ని నిధులు కేటాయించారు. ఒకవైపు ఆర్థిక భరోసానిచ్చే పథకాలు అమలుచేస్తూనే... మరోవైపు సామాజిక రక్షణ కోసం బీసీ రక్షణ చట్టం అమలుకు సిద్ధమవుతున్నారు.

కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్ల కాలంలో చరిత్రలో బీసీలు ఎరుగని పథకాలు, నిధులు సీఎం చంద్రబాబు నాయుడు అందజేశారు. బీసీలకు మొదటి బడ్జెట్‌లో రూ.39 వేల కోట్లు. రెండో బడ్జెట్‌లో రూ.47 వేల కోట్లు, మూడో బడ్జెట్‌లో రూ.51 వేల కోట్లు కేటాయించారు. చట్టసభలలో బీసీలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీలో తీర్మానం చేసి, కేంద్ర ప్రభుత్వ తదుపరి చర్యకు పంపించారు. నామినేటెడ్ పోస్టుల భర్తీలో బీసీలకు 34శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నారు. నిధుల కేటాయింపే కాదు... సంక్షేమ పథకాలను అదే స్థాయిలో అమలు చేస్తున్నారు. అధికారంలోకి రాగానే స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేశారు. గీత కార్మికులకు మద్యం షాపులు, బార్లు వంటి వాటిల్లోనూ 10శాతం మేర కేటాయించారు. మద్యం షాపుల లైసెన్స్‌లో 50శాతం రాయితీ ఇచ్చారు. వడ్డెరలకు క్వారీల కేటాయింపుల్లో 33శాతం మేర రిజర్వేషన్లు, 50శాతం మేర సినరేజీ మినహాయింపు ఇచ్చారు. చేపల వేట నిషేధకాలంలో మత్స్యకారులకు ఆర్థిక సాయం రూ.10 వేల నుంచి 20 వేలకు పెంచారు. నాయీ బ్రాహ్మణులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నారు. దేవాలయాల్లో పనిచేసే నాయీ బ్రాహ్మణులకు గౌరవ వేతనం రూ.20 వేల నుంచి 25 వేలకు పెంచారు.

## బయటికొచ్చిన వీడియోలు కొన్ని మాత్రమే: జోగి రమేశ్ కోడలు మేఘన

మొదటిపేజీ తరువాయి

అమరావతి: మాజీ మంత్రి జోగి రమేశ్ తనపై చేసిన వ్యాఖ్యలు బాధ కలిగించాయని ఆయన కోడలు మేఘన ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కుటుంబ కలహాలపై మాట్లాడారు. "జోగి రమేశ్ దంపతులనే సొంత అమ్మానాన్న అనుకున్నా. కానీ, కొడుకు సమస్య ఏంటో తెలిసి కూడా మా అత్తగారు పెళ్లి చేశారు. ఆమె నాకు పెట్టింది గోరుముద్దలు కాదు.. విషపు ముద్దలు. నాకు గోరు ముద్దలు తినిపించారని జోగి రమేష్ చెప్పారు.. నిజంగా ప్రేమ చూపిస్తే నాకు సమస్య వచ్చేది కాదు. భార్యాభర్తల సమస్యను పరిష్కరించకుండా వివాదం సృష్టించారు. అదనపు కట్నం తెస్తేనే నువ్వు హ్యాపీగా ఉంటావు అని మా అత్త అన్నారు. నా పుట్టింటి వారికి ఎలాంటి రాజకీయ నేపథ్యం లేదు .. పూర్తిగా బిజినెస్ ఫ్యామిలీ. పెళ్లికి ముందు వాళ్లు హిందువులు అని చెప్పారు. పెళ్లి అయ్యాక తెలిసింది వాళ్లు క్రైస్తవులు అని. ఇంట్లో అసలు హిందువుల పూజలు జరిగేవి కావు. క్రైస్తవం పాటించడం తప్పుకాదు.. కానీ, దాచి పెట్టి పెళ్లి చేయడం తప్పు.

మా అత్తగారు హిందూ దేవుళ్లపై అభ్యంతరకరంగా మాట్లాడేవారు. మా అత్తింట్లో బైబిల్ చదివినా నేను పట్టించుకోలేదు. జోగి రమేశ్ వాళ్ల ఇంట్లో అసలు పూజ గదే లేదు. నా దగ్గర ఉన్న ఆధారాలు అన్నీ పోలీసులకు అందజేశా. ఎఫ్ఐఆర్‌లోని ప్రతి ఆరోపణకు నా వద్ద ఆధారాలు ఉన్నాయి. సమయం వచ్చినప్పుడు వాటిని మీ ముందు ఉంచుతాను. నన్ను ఏవిధంగా ఇబ్బందులకు గురిచేశారో బయటికి వచ్చిన వీడియోలు కొన్ని మాత్రమే. సరైన సమయంలో అన్నీ బయటపెడతా. నాకు న్యాయం కావాలని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ వద్దకు వెళ్లిన మాట వాస్తవమే. ఆయన .. నా మేలు కోరి మంచి సూచనలు చేశారు. సమస్య పరిష్కరిస్తానని చెప్పారు. మేం ఫిర్యాదు చేసేందుకు సీపీ వద్దకు వెళితే.. కేసు పెట్టవద్దని మా లాయర్‌తో మధ్యవర్తిత్వం జరిపారు. ఆ తర్వాత సజ్జల రామకృష్ణారెడ్డి వద్ద సెటిల్ చేసుకుందామని చెప్పారు. నేనున్నాను న్యాయం చేస్తా.. రాజీ చేసుకోవాలని సజ్జల సూచించారు. కాలయాపన తప్ప సమస్య పరిష్కరించేలా జోగి రమేశ్ ప్రవర్తించలేదు. వైఎస్ జగన్‌ను కూడా కలిసే ప్రయత్నం చేశాం.. కానీ, కుదరలేదు. పెళ్లయిన రెండు నెలలకే రాజీవ్ నాపై నల్ అండ్ వాయిడ్ కేసు వేశారు. పెళ్లయిన రెండు నెలలకే విడాకుల కోసం రాజీవ్ ఎందుకు వెళ్లాడు? ఆ విషయం నాకు ఆలస్యంగా తెలిసింది. విడాకుల కోసం రాజీవ్ వేసిన పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. నన్ను వదిలించుకునేందుకు అనేక కట్టుకథలు చెప్పారు. కుమారుడికి ట్రీట్‌మెంట్ ఇప్పిస్తామని నన్ను పుట్టింటికి వెళ్లమన్నారు. ట్రీట్‌మెంట్ పేరు చెప్పడంతో నేను అత్తింటికి చుట్టపు చూపుగా వెళ్లేదాన్ని. మా తప్పు లేకుండానే ఏడాదిన్నరగా క్షోభ అనుభవిస్తున్నాం. నాకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తా" అని మేఘన వివరించారు.

## పట్టణాభివృద్ధికి ఏపీ - యూకే కీలక ఒప్పందం

మొదటిపేజీ తరువాయి

మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, యూకే ప్రతినిధి చాజ్ వాలియా ఒప్పందంపై సంతకాలు చేశారు. మంత్రి పొంగూరు నారాయణ సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. అమరావతిని ప్రపంచస్థాయి స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేయడంలో యూకే సాంకేతిక సహకారం ఎంతో కీలకంగా నిలవనుంది.

రూ.40 వేల కోట్ల పనులకు అంతర్జాతీయ నైపుణ్యం

రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీల్లో రూ.40 వేల కోట్లతో మౌలిక వసతుల పనులు చేపడుతున్నామని మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. ఆధునిక రవాణా, పర్యావరణహిత ప్రణాళికలు, ప్రాజెక్టు డిజైన్లలో యూకే నైపుణ్యాన్ని వినియోగించుకోనున్నట్లు పేర్కొన్నారు.

ప్రపంచశ్రేణి నగరంగా రాజధాని నిర్మాణం

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యానికి అనుగుణంగా అమరావతిని టాప్-5 నగరాల్లో ఒకటిగా నిలిపేందుకు ఆధునిక టెక్నాలజీని వాడుతున్నామని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో ఏపీసీఆర్డీఏ కమిషనర్ విజయ రామరాజు, యూకే ప్రతినిధులు పాల్గొన్నారు.ం

## భారత వ్యతిరేకి మమ్దానీతో రేవంత్ భేటీ ఎందుకు?

మొదటిపేజీ తరువాయి

దిల్లీ: అమెరికా పర్యటన అంశంలో కేంద్ర ప్రభుత్వంపై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. దిల్లీలో నిర్వహించిన మీడియాలో సమావేశంలో ఆయన మాట్లాడారు. "కేంద్రం అనుమతి రాకుండానే రేవంత్‌రెడ్డి ఆదరాబాదరాగా అమెరికా పర్యటన చేపట్టారు. అర్హతలేని వ్యక్తులను సీఎం తన పర్యటనలో కలవాలని నిర్ణయించుకున్నారు. సీఎం స్థాయిలో ఉన్న వ్యక్తి బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. యూఎస్ పర్యటనపై రేవంత్‌రెడ్డి స్పష్టమైన వివరణ ఇవ్వలేదు. విదేశాంగశాఖ అనుమతి ఇవ్వకపోవడానికి రాజకీయాలు ఆపాదించడం సరికాదు. 2005లో గుజరాత్ సీఎంగా మోదీ ఉన్నప్పుడు అమెరికా పర్యటనను ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకుంది. గతంలో మరి కొందరు సీఎంల విదేశీ పర్యటనలకూ కాంగ్రెస్ ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు. సొంత పార్టీ సీఎంలకు కూడా అనుమతి ఇవ్వని సందర్భాలు ఉన్నాయి. విదేశాల్లో మన సీఎంలు ఎవరిని కలుస్తారు.. వాటితో దేశానికి ఏం ప్రయోజనం అనేది విదేశాంగశాఖ పరిశీలిస్తుంది.

మన దేశ విదేశాంగ విధానాన్ని బట్టే కేంద్రం అనుమతి ఇస్తుంది. పాక్‌కు అనుకూలంగా ఉంటూ మన దేశంపై విషం చిమ్మే వ్యక్తి న్యూయార్క్ మేయర్ మమ్దానీ. భారత ప్రధాని మోదీని ఆయన గతంలో దూషించారు. న్యూయార్క్‌లో హిందువులు నిర్వహించుకునే పండుగలపై ఆంక్షలు విధించారు. అలాంటి వ్యక్తిని కలవాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించుకున్నట్లు వార్తలు వచ్చాయి. భారత వ్యతిరేకితో రేవంత్ భేటీ ఎందుకు? కేవలం పరిపాలనా పరమైన కారణాలతోనే విదేశాంగశాఖ రేవంత్ పర్యటనకు అనుమతి ఇవ్వలేదు. సీఎం హోదాలో ఉన్న వ్యక్తి తన స్థాయికి తగిన వారితో చర్చించాలి. విదేశాలకు సీఎం వెళ్లకుండా కూడా పెట్టుబడులు సాధించవచ్చు. అధికారులను పంపించి కూడా పెట్టుబడులు, ఒప్పందాలు సాధించవచ్చు" అని కిషన్‌రెడ్డి అన్నారు.

## విద్యార్థుల ఫీజు బకాయిలు చెల్లించేవరకు భాజపా పోరాటం: ఎంపీ ఈటల

మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి అంటే అర్థం ఏంటో తెలుసా అని ప్రశ్నించారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల గురించి ఆలోచించాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిదేనని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. 'ఫీజు బకాయి - భాజపా లడాయి' పేరుతో భాజపా చేపట్టిన కార్యక్రమంలో ఈటల పాల్గొని మాట్లాడారు. సీఎం ఒకసారి రాష్ట్రంలోని విద్యార్థుల పరిస్థితి గురించి ఆలోచించాలన్నారు. 20లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును కాపాడే బాధ్యతను భాజపా తీసుకుందని పేర్కొన్నారు. 'నా విద్యార్థులు, నా యువత క్వాలిటీగా ఉండాలి.. ఆరోగ్యవంతులుగా ఉండాలి' అని కలలు కంటున్న నాయకుడు నరేంద్ర మోదీ అని వివరించారు. 20 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడొద్దు.. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పేద తల్లిదండ్రుల పిల్లలు కూడా గొప్పగా చదువుకొని డాక్టర్లు, ఇంజనీర్లు, అడ్వకేట్లు, ఉన్నతాధికారులు కావాలని కలలు కంటున్నారని, అదే నిజమైన తెలంగాణ అభివృద్ధిగా పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం రామచందర్ రావు చేస్తున్న ఈ 48 గంటల దీక్షకు బీజేపీ అండగా ఉందన్నారు. ఫీజుల బకాయిలు చెల్లించే వరకు.. తెలంగాణ విద్యార్థులకు న్యాయం జరిగే వరకు భాజపా పోరాటం కొనసాగుతుందని తెలిపారు.

## మీ పోరాటానికి నా సెల్యూట్..

మొదటిపేజీ తరువాయి

నీట్ ప్రశ్నాపత్రం లీకైతే ఢిల్లీ వీధుల్లో జెన్ జీ ఉద్యమాన్ని మనం చూశాం. ఆ జెన్ జీ పోరాటంతో ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సి వచ్చింది. ఈ పాలిటెక్నిక్ విద్యార్థులు జీవో 97 రద్దు చేయాలని పోరాటం చేస్తున్నారు. మీ పోరాటానికి నా సెల్యూట్ అన్నారు మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు.

రేవంత్ రెడ్డి లక్ష మంది పాలిటెక్నిక్ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాడు.. ఇది ఒక మాసబ్ ట్యాంక్ పోరాటం కాదు.. ఒక కాలేజీ పోరాటం కాదు.. ఒక లక్ష మంది విద్యార్థుల పోరాటమనే విషయాన్ని రేవంత్ రెడ్డి గుర్తుపెట్టుకోవాలన్నారు మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు. మాసబ్ ట్యాంక్‌లో పాలిటెక్నిక్ విద్యార్థుల ఆందోళనకు హరీశ్ రావు మద్దతు తెలిపారు.

ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. మొన్న ఢిల్లీలో చూశాం. నీట్ ప్రశ్నాపత్రం లీకైతే ఢిల్లీ వీధుల్లో జెన్ జీ ఉద్యమాన్ని మంన చూశాం. ఆ జెన్ జీ పోరాటంతో ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సి వచ్చింది.. ప్రభుత్వం వెనక్కు తగ్గాల్సిన పరిస్థితి వచ్చింది. ఇప్పుడు తెలంగాణలో లక్ష మంది అదే జెన్ జీ పాలిటెక్నిక్ విద్యార్థుల పోరాటం చూస్తున్నాము. గత 20 రోజులుగా ఈ జెన్ జీ విద్యార్థులు, ఈ పాలిటెక్నిక్ విద్యార్థులు జీవో 97 రద్దు చేయాలని పోరాటం చేస్తున్నారు. మీ పోరాటానికి నా సెల్యూట్ అన్నారు.

మహబూబాబాద్‌లో ఒక విద్యార్థి పోరాటం చేస్తుంటే ఒక సీఐ అతని గొంతు పట్టి పిసుకుతున్నాడు.. ఈ విద్యార్థులు ఏమైనా టెర్రరిస్టులా..? అని నేను రేవంత్‌రెడ్డిని అడుగుతున్నా అని హరీశ్ రావు అన్నారు. మొన్న సూర్యాపేటలో ఒక పాలిటెక్నిక్ విద్యార్థిని పోలీసులు అరెస్ట్ చేస్తే.. అక్కడున్న పాలిటెక్నిక్ అమ్మాయిలంతా పోలీసులను చుట్టుముట్టి ఆ విద్యార్థిని విడిపించిన వీడియో కూడా మనం చూశాం. జెన్ జీని తక్కువ అంచనా వేయకు రేవంత్ రెడ్డి..? నరేంద్రమోదీని, కేంద్ర ప్రభుత్వాన్నే గడగడలాడించింది ఈ తరం జెన్ జీ. అని హరీశ్ రావు హితవు పలికారు. మా లక్ష మంది పాలిటెక్నిక్ విద్యార్థులు ఒక్కటై కదిలితే నువ్వు సెక్రటేరియట్‌లో అడుగుపెడుతవా..? సెప్టెంబర్ 7న అసెంబ్లీ స్టార్ట్ అయ్యేలోపు +ూ 97ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## విమాన పైలట్లకు ఇకపై ఏటా డోప్ టెస్టులు..!

మొదటిపేజీ తరువాయి

ఇకపై ఏడాదికి ఒక్కసారైనా విమాన పైలట్లకు డోప్ టెస్టులు (ఱశీజూవ ్వర్ం) నిర్వహించాలనే ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు (ఝఎశీష్ఘుఅ ఛీఱఅఐ) తెలిపారు. ప్రస్తుతం మొత్తం పైలట్ల సంఖ్యలో 10 శాతం మందికి మాత్రమే డోప్ టెస్టులు నిర్వహించాలనే నిబంధన అమల్లో ఉందని చెప్పారు. ఏడాదిలో ఒకసారి ప్రతి పైలట్‌కూ పరీక్ష నిర్వహించేలా దీనిని మార్పు చేయాలనే అంశాన్ని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (ఱ+జూా) పరిశీలిస్తోందన్నారు. భద్రత, నిర్వహణపరమైన అంశాలను పరిగణనలోకి తీసుకొని దీనిపై ఓ నిర్ణయం తీసుకుంటామన్నారు.

మాదకద్రవ్యాల వినియోగానికి సంబంధించిన ప్రస్తుత నిబంధనలను మరింత కఠినం చేసే మార్గాలపైనా డీజీసీఏ అధ్యయనం చేస్తోందని రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఇటీవల జరిగిన ఎయిర్ ఇండియా పుకెట్-దిల్లీ విమాన ఘటనపై మాట్లాడుతూ.. దీనిపై ఎయిర్‌క్రాఫ్ట్

## అఖండ గోదావరికి ఘనంగా పుష్కర ఏర్పాట్లు

మొదటిపేజీ తరువాయి

**మోడల్ పుష్కర పంచాయతీల రూపకల్పన**

గోదావరి పరివాహక ప్రాంతంలోని 50 గ్రామాలను మోడల్ పుష్కర పంచాయతీలుగా అభివృద్ధి చేస్తున్నారు. ఇందులో భాగంగా సీతానగరం మండలంలోని ముని కూడలిని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. కాలుష్య నివారణకు 487 గ్రీన్ ఎనర్జీ బస్సులను నడపడంతో పాటు 11 బస్‌స్టేషన్లను ఆధునీకరిస్తున్నారు.

**నదిలో పటిష్ట భద్రతా చర్యలు**

నదీ స్నానాలు చేసే భక్తుల రక్షణ కోసం 2,697 రెస్క్యూ బోట్లను సిద్ధం చేయడంతో పాటు 8,955 మంది శిక్షణ పొందిన ఈతగాళ్లను నియమిస్తున్నారు. నదీ పరివాహక ప్రాంతాల్లో భద్రతా ప్రమాణాలను పకడ్బందీగా అమలు చేసేందుకు అధికార యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టింది.

అఖండ గోదావరిగా నిర్వహణ

గోదావరి జన్మస్థానం నుంచి సముద్ర సంగమం వరకు ఉపనదులు కలిసే నేపథ్యాన్ని పురస్కరించుకుని 'అఖండ గోదావరి' పేరిట పుష్కరాలు నిర్వహించే అంశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, బీసీ జనార్ధన్ రెడ్డి, సత్యకుమార్ యాదవ్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ం

## బీసీల ఆత్మగౌరవ పరిరక్షకుడు చంద్రబాబు: మంత్రి అచ్చెన్నాయుడు

మొదటిపేజీ తరువాయి

**కక్షసాధింపు ఆరోపణలు సరికావు**

అవినీతి, అక్రమాలపై దర్యాప్తు సంస్థలు చట్టప్రకారం చర్యలు తీసుకుంటుంటే వాటిని బీసీలపై కక్షసాధింపుగా చిత్రీకరించడం సరికాదని మంత్రి తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో బలహీన వర్గాల నాయకులపై అక్రమ కేసులు బనాయించి తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన విషయాన్ని గుర్తుచేశారు.

**రిజర్వేషన్ల పరిరక్షణకు కట్టుబడి ఉన్నాం**

గత ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించి తీవ్ర అన్యాయం చేసిందని మంత్రి విమర్శించారు. పాత చట్టం ప్రకారమే తాము రిజర్వేషన్ల అమలుకు చర్యలు చేపడుతున్నామని, బీసీల హక్కుల కోసం చివరివరకు న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

## ఏపీ లోకాయుక్తగా జస్టిస్ మల్లిఖార్జునరావు ప్రమాణ స్వీకారం

మొదటిపేజీ తరువాయి



**విజయవాడ, ఆగస్టు 25**

ఆంధ్రప్రదేశ్ లోకాయుక్తగా నియమితులైన హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ తల్లాప్రగడ మల్లిఖార్జునరావుతో రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ మంగళవారం ప్రమాణ స్వీకారం చేయించారు. లోక్ భవన్ దర్బార్ హాల్ లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. జీఏడి ముఖ్య కార్యదర్శి జె. శ్యామలరావు కార్యక్రమాన్ని ప్రారంభించగా, లోకాయుక్త రిజిస్ట్రార్ నియామక వారెంట్‌ను చదివి వినిపించారు. అనంతరం లోకాయుక్త జస్టిస్ మల్లిఖార్జునరావును గవర్నర్, ముఖ్యమంత్రి పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వాసంశెట్టి సుభాష్, హైకోర్టు న్యాయమూర్తులు, డిజిపి హరీష్ కుమార్ గుప్తా, గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. అనంతరాము, అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, శాసనసభ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవర తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## వెలిగొండ జలసిరులు -- అభివృద్ధికి రెక్కలు: సీఎం చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజల జీవితాలను మార్చేందుకు 30 ఏళ్ల క్రితం తీసుకున్న సంకల్పం నేడు నెరవేరిందని ఆయన ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా 1996 మార్చి 5న తాను శంకుస్థాపన చేసిన వెలిగొండ ప్రాజెక్టును, మూడు దశాబ్దాల తర్వాత తన చేతుల మీదుగానే ఈ నెల 31న ప్రారంభించబోతున్నట్లు వెల్లడించారు. ఈ చారిత్రక ఘట్టంలో భాగంగా 10.7 టీఎంసీల నీటిని నల్లమల సాగర్ కు విడుదల చేయనున్నామని తెలిపారు. ఫేజ్-1 ద్వారా 1.19 లక్షల ఎకరాలకు, ఫేజ్-2 ద్వారా 3.283 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడంతో పాటు లక్షలాది మందికి తాగునీటి సౌకర్యం కల్పించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. రాయలసీమ, ఉమ్మడి ప్రకాశం జిల్లాలను హార్టికల్చర్ హబ్‌గా మార్చేందుకు రూ.1 లక్ష కోట్ల పెట్టుబడులతో త్వరలోనే పనులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఇంటింటికీ కుళాయి కనెక్షన్ ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందించి ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని, ప్రతి రైతు పొలానికి నీరు, యువతకు ఉపాధి, కుటుంబాలకు భరోసా కల్పించడమే తన సంకల్పమని వివరించారు.

ఈ వార్తా కథనంలో ఖాళీలతో కలిపి మొత్తం 1,180 అక్షరాలు ఉన్నాయి. ఖాళీలు మినహాయించి చూస్తే 1,012 అక్షరాలు ఉన్నాయి.

## ఉద్యోగాల కల్పనే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి మండిపల్లి

మొదటిపేజీ తరువాయి

జాబ్ క్యాలెండర్‌లో గ్రూప్--1, గ్రూప్--2తో పాటు పోలీసు, ఫైర్, జైళ్లు, అటవీ, పశుసంవర్ధక, ఎక్సైజ్, ఇంజినీరింగ్, విద్యుత్ తదితర శాఖల్లో ఖాళీలను భర్తీ చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. డీఎస్సీ ద్వారా 2,991 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని పోటీ పరీక్షలకు సిద్ధమై ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని పిలుపునిచ్చారు. ఉద్యోగాలు సాధించి ప్రజలకు అంకితభావంతో సేవలందించాలని కోరారు. జాబ్ క్యాలెండర్ వివరాలను goir.ap.gov.in వెబ్‌సైట్‌లో తెలుసుకోవచ్చని తెలిపారు.

# కాలుష్య రహిత వేములవాడ లక్ష్యంగా బృహత్ వన మహోత్సవం

**- త్వరలో 15 వేల కుటుంబాలకు పూల, పండ్ల మొక్కల పంపిణీ: మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు**




వేములవాడ / ఆగస్టు 25 ప్రజాదివాస్

వేములవాడ పట్టణంలోని సుమారు 15 వేల కుటుంబాలకు త్వరలోనే ఒక్కో పూల మొక్క, ఒక్కో పండ్ల మొక్కను పంపిణీ చేసే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ప్రకటించారు. మంగళవారం నాంపల్లి ఐదో వార్డు పరిధిలోని ఇస్లాం నగర్‌లో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని సుమారు 500 మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ, భావితరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం వన మహోత్సవాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందన్నారు. పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో పట్టణంలో పచ్చదనాన్ని పెంచేందుకు పలు ప్రణాళికలు అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రతి ఇంటి ఆవరణ పచ్చదనంతో కళకళలాడాలనే ఉద్దేశంతో పూల, పండ్ల మొక్కల పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని చెప్పారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించి మహావృక్షాలుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిదేనని ఆయన పేర్కొన్నారు. కాలుష్య రహిత వేములవాడ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి వన మహోత్సవంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, కమిషనర్ లోకేష్, పలువురు కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ముస్తాబాద్ మండలంలో వనమహోత్సవం

ముస్తాబాద్ / ఆగస్టు 25 ప్రజా దివాస్



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ముస్తాబాద్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామం సర్పంచుల ఆధ్వర్యంలో ఈ రోజు వనమహోత్సవ కార్యక్రమాన్ని అన్ని గ్రామాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాలను చేపట్టారు. మరియు ఇంటింటికి మొక్కలు పంపిణీ చేశారు. మద్దికుంట గ్రామంలో నిర్వహించిన కమ్యూనిటీ ప్లాంటేషన్ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి లచ్చాలు ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులు, సిబ్బంది 500 మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొని మొక్కలు నాటారు. అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో మండల పంచాయతీ అధికారి, ప్రజా ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, క్షేత్రస్థాయి సిబ్బంది, గ్రామ ప్రజల భాగస్వామ్యంతో వనమహోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించి పెద్ద సంఖ్యలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపు, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని,సూచించారు.

# గంభీరావుపేట కస్తూర్బ గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ గరిమ అగ్రవాల్

గంభీరావుపేట మండలం / ఆగస్టు 25 ప్రజాదివాస్

మంగళవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ క్షేత్ర స్థాయిలో సందర్శించి, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, స్టోర్ రూమ్ పరిశీలించి, తరగతి గదులు, వసతి, తదితర అంశాలపై వివరాలు ఆరా తీశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సౌకర్యార్థం నిర్మిస్తున్న అదనపు తరగతి గదుల పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. సాధ్యమైనంత త్వరగా తరగతి గదుల నిర్మాణాలు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే పంచాయితీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న టాయిలెట్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచి, వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలతో పనులు చేపట్టి, గడువులోగా పూర్తి చేయాలని అన్నారు. విద్యాలయంలో నీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా చూడాలని మిషన్ భగీరథ గ్రిడ్, ఇంట్రా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, ఇతర సదుపాయాలపై కలెక్టర్ ఆరా తీశారు. విద్యార్థులకు ప్రతిరోజూ మెనూ ప్రకారం నాణ్యమైన, పోషక విలువలతో కూడిన భోజనం అందించాలని సూచించారు. వంటకు ఉపయోగించే సరుకుల నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. విద్యార్థులకు అన్ని మౌలిక వసతులు,



సౌకర్యాలు కల్పించాలని అన్నారు. సందర్శనలో సర్పంచ్ మల్లుగారి పద్మ, పంచాయితీ రాజ్ ఈఈ సుదర్శన్ రెడ్డి, మిషన్ భగీరథ గ్రిడ్, ఇంట్రా ఈఈ లు అన్వర్, సుమలత, ఎంపీడీఓ రాజేందర్, జీసీడీఓ పద్మజ, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

# దేవుని గుట్ట తండాలో మాస్ ప్లాంటేషన్ ఇంటింటికీ మొక్కల పంపిణీ

సిరిసిల్ల /ఆగస్టు 25 ప్రజా దివాస్



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం దేవునిగుట్ట తండా గ్రామపంచాయతీ గ్రామ సర్పంచ్ సుజాత కళ్యాణ్ నాయక్ ఆధ్వర్యంలో మాస్ ప్లాంటేషన్ మరియు ఇంటింటికీ మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మొక్కను నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ పాలకవర్గం ప్రజలు,మహిళలు, యువత మరియు ప్రజాప్రతినిధులు పాల్గొని మొక్కలు నాటడం జరిగింది.

# "రాజన్న దర్శనం.. పోచమ్మ తల్లికి బోనం" ఆనవాయితీ కొనసాగింపు

**- బద్ది పోచమ్మ తల్లి ఆలయానికి పోటెత్తిన భక్తులు**

**- భక్తుల రద్దీతో సందడిగా మారిన భీమేశ్వర ఆలయ ప్రాంగణం**

**రాజన్న దర్శనం అనంతరం అమ్మవారికి బోనాలు సమర్పించిన వేలాది మంది భక్తులు**

**- ప్రత్యేక ఏర్పాట్లతో భక్తులకు సౌకర్యాలు కల్పించిన ఆలయ అధికారులు**

వేములవాడ / ఆగస్టు 25 ప్రజాదివాస్

ప్రసిద్ధ హరిహర క్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామివారి ఆలయానికి అనుబంధంగా ఉన్న భీమేశ్వర ఆలయంలోని బద్ది పోచమ్మ తల్లి ఆలయానికి మంగళవారం భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు బారులు తీరగా, ఆలయ పరిసరాలు భక్తజన సందోహంతో కిక్కిరిసిపోయాయి. అమ్మవారికి ఇష్టమైన బోనాలు, నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు తమ మొక్కులు చెల్లించుకున్నారు. కుటుంబ సమేతంగా వచ్చిన భక్తులు అమ్మవారి ఆశీస్సులు పొందేందుకు గంటల తరబడి వేచి ఉండి దర్శనం చేసుకున్నారు. సోమవారం రాజన్నను దర్శించుకున్న భక్తులు మంగళవారం బద్ది పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించడం ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న ఆచారమని భక్తులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తి శ్రద్ధలు వెల్లివిరిశాయి. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు, సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టి దర్శన



ఏర్పాట్లను పర్యవేక్షించారు. మహిళలు, వృద్ధులు, చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన సౌకర్యాలు కల్పించారు. భక్తుల రాకపోకలతో వేములవాడలోని ఆలయ ప్రాంతం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము పౌరసరఫరాల శాఖ వారు ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ.



ప్రజా దివాస్ వార్తలు. ఆగస్టు 25.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము పౌరసరఫరాల శాఖ వారు తెలంగాణ ప్రజలకు అందించిన స్మార్ట్ రేషన్ కార్డు కార్యక్రమంలో ఈరోజు కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ మానకొండూరు నియోజకవర్గం శాసనసభ్యులు కవంపల్లి సత్యనారాయణ ఈరోజు గన్నేరువరం మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలకు గన్నేరువరం మండలం కేంద్రంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి దాదాపు గన్నేరువరం మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కొందరు మహిళలు లేచి మాకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు రాలేదు అని వ్యతిరేకత చూపినారు.

# సంకెపల్లిలో 'వన మహోత్సవం' కలకల.. ఊరంతా మొక్కలు నాటేందుకు శ్రీకారం

**- మన ఊరు మన చెట్టు మన భవిష్యత్తు: సర్పంచ్ రెడ్డవేణి పరశురామ్ పిలుపు**

వేములవాడ / ఆగస్టు 25 ప్రజాదివాస్



వేములవాడ అర్బన్ మండలం సంకెపల్లి గ్రామంలో వన మహోత్సవ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా గ్రామంలో ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి మొక్కలు నాటడంతో పాటు గ్రామస్థులకు ఉచితంగా మొక్కలను పంపిణీ చేశారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ, మొక్కల పెంపకం వల్ల కలిగే ప్రయోజనాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రెడ్డవేణి పరశురామ్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామంలో పచ్చదనం పెంపొందించడం ద్వారానే భవిష్యత్ తరాలకు ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు. "మన ఊరు మన చెట్టు మన భవిష్యత్తు" అనే సంకల్పంతో గ్రామస్థులంతా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మొక్కలు నాటాలని, వాటిని మహావృక్షాలుగా పెంచాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి వినోద్ కుమార్, ఉప సర్పంచ్ పండుగ శంకరయ్య, వార్డు సభ్యులు నాగరాజు, కృష్ణవేణి, రాధ, అజీజ్, రాజు, మోహన్ రావులతో పాటు పాఠశాల ఉపాధ్యాయురాలు మాధవి, అంగన్వాడీ టీచర్ సంధ్య, గ్రామస్థులు వినయ్, అరవింద్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణి చేసిన సర్పంచులు...

వీర్నపల్లి ఆగస్టు 25 ప్రజా దివాస్



వీర్నపల్లి మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామ సర్పంచులు మంగళవారం లబ్దిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణి చేశారు ఈ సందర్బంగా సర్పంచులు మాట్లాడుతూ...ప్రభుత్వం అందిస్తున్న ఈ నూతన స్మార్ట్ రేషన్ కార్డులు తీసుకోవాలని సూచించారు తీసుకోని వారి కార్డులు రేపటి నుండి గ్రామపంచాయితీలో అందుబాటులో ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామాల ఉపసర్పంచ్ పాలకవర్గం ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నిమ్మపల్లిలో వరుస దొంగతనాలు: ఇళ్ల తాళాలు పగులగొట్టి బంగారం, వెండి, నగదు చోరీ

**దొంగతనాలపై కోనరావుపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు.. దర్యాప్తు చేపట్టిన ఎస్ఐ రామ్మోహన్**




కోనరావుపేట మండలం / ఆగస్టు 25 ప్రజాదివాస్

కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తులు ఇళ్ల తాళాలు పగులగొట్టి దొంగతనాలకు పాల్పడ్డారు. బాధితుల ఫిర్యాదు మేరకు కోనరావుపేట ఎస్ఐ రామ్మోహన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గ్రామానికి చెందిన కుంచం రాజు ఇంట్లో బంగారు కమ్మలు, ముక్కుపుడకలు, పది వేల రూపాయల నగదు, తోకల లత ఇంట్లో 6 తులాల వెండి పట్టీలు, 15 గురిగిజల బంగారు కమ్మలు, సూర మహేందర్ ఇంట్లో 2 తులాల వెండి మొలతాడు, 2 గురిగిజల బంగారు ముక్కుపుడక చోరీకి గురయ్యాయి. దొంగతనాలకు పాల్పడిన వారిని త్వరలోనే గుర్తించి పట్టుకుంటామని ఎస్ఐ తెలిపారు. ప్రజలు ఇళ్లకు తాళాలు వేసి వెళ్లేటప్పుడు జాగ్రత్తలు వహించాలని సూచించారు. పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే కోనరావుపేట పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని, నేరాల నివారణకు పోలీసులకు సహకరించాలని కోరారు.

# సనుగుల గ్రామంలో మెగా ప్లాంటేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహణ

**- హరితహార లక్ష్య సాధనకు గ్రామ ప్రజల సహకారం అవసరం సనుగుల గ్రామంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పిలుపు**

చందుర్తి మండలం / ఆగస్టు 25 ప్రజాదివాస్




సనుగుల గ్రామంలో నిర్వహించిన మెగా ప్లాంటేషన్ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. గ్రామ పరిసరాలను పచ్చదనంతో నింపే లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లావణ్య అనిల్ గౌడ్ పాల్గొని మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ స్వామి, ఏపీఓ రాజయ్య, టెక్నికల్ అసిస్టెంట్ నాగరాజు, పంచాయతీ కార్యదర్శి కన్నం అనిల్, ఫీల్డ్ అసిస్టెంట్ కమలాకర్, వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. అధికారులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్‌లో మిలాద్ ఉన్ నబీ పీస్ కమిటీ సమావేశం

**- మిలాద్ ఉన్ నబీని శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి: డీఎస్పీ ఏ. శ్రీనివాసులు**

వేములవాడ / ఆగస్టు 25 ప్రజాదివాస్



మిలాద్ ఉన్ నబీ పండుగను పురస్కరించుకొని వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో డీఎస్పీ ఏ. శ్రీనివాసులు ఆధ్వర్యంలో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఇన్‌స్పెక్టర్ బి. వీరప్రసాద్, ఎస్సై రాహుల్ రెడ్డితో పాటు ముస్లిం మత పెద్దలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ, పండుగను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా శాంతియుత వాతావరణంలో, సోదరభావంతో జరుపుకోవాలని సూచించారు. వేడుకల సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసు శాఖ ఆధ్వర్యంలో తగిన భద్రతా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో మత పెద్దలు, ప్రజలు పోలీసు శాఖకు పూర్తి సహకారం అందించాలని ఆయన కోరారు.

# ప్రత్యామ్నాయ పంటల వైపు రైతుల అడుగులు క్షేత్రస్థాయిలో ప్రతి వారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలన

రాజన్న సిరిసిల్ల జిల్లా / ఆగస్టు 25 ప్రజాదివాస్

ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు రైతుల అడుగులు వేస్తున్నారు. దీర్ఘకాలికంగా ఆదాయం ఇచ్చే ఆయిల్ పామ్, అలాగే కూరగాయలు, పూల తోటల సాగు చేస్తున్నారు. కాలానికి అనుగుణంగా పంటలు సాగు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రత్యేక దృష్టి.. పక్కా కార్యాచరణ సత్ఫలితాలు ఇస్తున్నాయి. ప్రతి వారం జిల్లా కలెక్టర్ ప్రత్యామ్నాయ పంటలు సాగు చేస్తున్న రైతులను నేరుగా కలిసి సాగు విధానాలు, పంట దిగుబడి, ఆదాయం తదితర వివరాలు సేకరిస్తూ.. ప్రభుత్వ సబ్సిడీలు సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తున్నారు. వారికి అభినందనలు తెలియజేస్తున్నారు.

**విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు..**

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రణాళిక ప్రకారం జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో రైతు వేదికలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో, క్షేత్రస్థాయి ప్రదర్శనలు నిర్వహించారు. ఆయిల్ పామ్, కూరగాయలు, పూల మొక్కల సాగుతో లాభాలను వివరిస్తూ జిల్లాలో ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు, యాసంగి సీజన్ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తూ.. కరపత్రాలు రైతులకు పంచి విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు ఉద్యానవన, వ్యవసాయ శాఖ, సహకార శాఖ అధికారులతో నిర్వహించారు. దీంతో జిల్లావ్యాప్తంగా ఇప్పటివరకు 420 ఎకరాల్లో రైతులు వరి సాగు నుంచి ఆయిల్ పామ్ సాగులోకి మారారు.

**1250 ఎకరాల్లో కూరగాయల సాగు..**

ఎల్ నినో ప్రభావం, ఇబ్బందులు అధిగమించేందుకు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసి ఆదాయం పొందాలనే ఉద్దేశం జిల్లాలోని రైతులు దాదాపు 1250 ఎకరాల్లో



వివిధ రకాల కూరగాయలు, 35 ఎకరాల్లో వివిధ రకాల పూల మొక్కలు సాగు చేస్తున్నారు. ఆయా పంటల సాగుతో రైతులకు నిరంతర ఆదాయం సమకూరుతున్నది. సంప్రదాయ వరిసాగుకు స్వస్తి పలికి 25 నుంచి ముప్పై ఏండ్ల పాటు ఆదాయం ఇచ్చే ఆయిల్ పామ్ తోటల సాగు వైపు రైతులు మారారు. ఈ సీజన్లో జిల్లాలో ఇప్పటివరకు 162 మంది రైతులు 420 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేశారు. మొదటి మూడు ఏండ్లపాటు అంతర పంటలు సాగు చేసి ఆదాయం పొందవచ్చు. ప్రస్తుతం ఆయిల్ పామ్ ఒక టన్నుకు రూ. 23 వేలపైగా ధర ఉంది. జిల్లాలో సంప్రదాయ వరి సాగుకు స్వస్తి పలుకుతూ.. మిగితా పంటలు సాగు చేస్తున్న ఆదర్శ రైతులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రతి మంగళవారం క్షేత్రస్థాయిలో కలిసి .. సాగు విధానాలు, దిగుబడి, లాభాలు తదితర అంశాలు తెలుసుకొని.. అభినందిస్తున్నారు.

**రెండు ఎకరాల్లో బంతి పూల సాగు ..**

గంభీరావుపేట మండలం గజ సింగవరంలో రైతు బోయిని మల్లేశం తనకు ఉన్న మూడున్నర ఎకరాల నుంచి రెండు ఎకరాలలో జూలైలో బంతి పూల సాగు చేపట్టారు. ఈ పంట నాటిన 60-65 రోజుల నుంచి సెప్టెంబర్ నుండి ప్రారంభమై డిసెంబర్ వరకు కొనసాగుతుంది. ప్రతి 2-3 రోజుల వ్యవధిలో పూల కోత చేయవచ్చు, ఇది 60-75 రోజుల పాటు కొనసాగుతుంది. ఎకరానికి సుమారు 45-50 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. రెండు ఎకరాల సాగుకు గాను రైతు రూ. 50 వేల నుంచి రూ. 60వేల వరకు ఖర్చు చేశారు. ఇందులో ఉద్యాన శాఖ ద్వారా విత్తనాలు, ఎరువులకు కలిపి 50% రాయితీ లేదా ఎకరానికి రూ. 8వేల చొప్పున గరిష్టంగా ఐదు ఎకరాల వరకు రాయితీ అందనుంది. రైతుకు సగటున ఒక్కో కిలో బంతి పూలకు రూ. 60/- ధర లభిస్తుంది. దసరా, దీపావళి, శుభకార్యాలు, అయ్యప్ప పూజా కార్యక్రమాలతో ఇంకా ఎక్కువ ఆదాయం వచ్చే ఉంది.

**జిల్లా కలెక్టర్ అభినందన..**

గజ సింగవరంలో రైతు బోయిని మల్లేశం వరి సాగును వదిలి బంతి పూల సాగు చేస్తుండగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మంగళవారం పరిశీలించారు. ఎన్ని ఎకరాల్లో సాగు చేశారు పంట ఎన్ని రోజుల్లో చేతికి వస్తుంది ఎంత ఆదాయం వస్తుంది అనే వివరాలను రైతు మల్లేశంను అడిగి తెలుసుకున్నారు. అతడిని శాలువాతో సన్మానించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. వరి పంటకు ప్రత్యామ్నాయంగా బంతి పూల సాగు చేయడం అభినందనీయమని కొనియాడారు. మిగితా రైతులు ఆదర్శంగా తీసుకొని తమకు ఉన్న భూమిలో ఆరుతడి పంటలు, కూరగాయలు సాగు చేసి ఆదాయం పొందాలని ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని పిలుపు నిచ్చారు. ఉద్యానవన శాఖ, ఇతర శాఖల నుంచి వచ్చే ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. పరిశీలనలో సర్పంచ్ ఉమ్మారెడ్డి విమల, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, ఎంపీడీఓ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో విదేశీ కలుపు మొక్కల నిర్మూలనపై అవగాహన సదస్సు

**- పర్యావరణ పరిరక్షణకు సమష్టిగా కృషి చేయాలి: మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు**

వేములవాడ / ఆగస్టు 25 ప్రజాదివాస్

విదేశీ ఆక్రమణ కలుపు మొక్కల నియంత్రణ, నిర్మూలనపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఈకో ఫాన్ సొసైటీ, తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతీకగా రూపొందించిన "థంబ్స్ డౌన్" సంకేతాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రదర్శించి ఆక్రమణ కలుపు మొక్కల నిర్మూలనకు తమ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ విదేశీ కలుపు మొక్కల వ్యాప్తి వల్ల అడవులు, వ్యవసాయ భూములు, నీటి వనరులు తీవ్రంగా దెబ్బతింటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మొక్కలు నేల సారాన్ని తగ్గించడంతో పాటు స్థానిక జాతుల మొక్కల పెరుగుదలను అడ్డుకుంటాయని తెలిపారు. జీవవైవిధ్య పరిరక్షణ కోసం ప్రజలందరూ భాగస్వాములై పర్యావరణ సంరక్షణలో తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ కమిషనర్ లోకేష్ మాట్లాడుతూ పట్టణ పరిధిలో ఆక్రమణ కలుపు మొక్కలను గుర్తించి తొలగించే చర్యలను ప్రాధాన్యతగా చేపడతామని తెలిపారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తామని పేర్కొన్నారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద



సంస్థల సభ్యులు స్థానిక జీవవైవిధ్య పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తామని సామూహిక ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఈకో ఫాన్ సొసైటీ ముఖ్య కార్యనిర్వహణ అధికారి మెట్టుసాయి సంపత్, రాష్ట్ర సమన్వయకర్త తలారి విక్రమ్, మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థుల నాటికలతో రోడ్డు భద్రతపై వినూత్న అవగాహన

**- నిబంధనలు పాటిద్దాం.. ప్రమాదాలు నివారిద్దాం: కోనరావుపేట ఎస్ఐ రామ్మోహన్**

**- నిజామాబాద్‌లో ఎస్పీ ఆదేశాలతో ట్రాఫిక్ నిబంధనలపై ప్రచారం**

కోనరావుపేట మండలం / ఆగస్టు 25 ప్రజాదివాస్



రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో ఎస్పీ ఆదేశాల మేరకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోనరావుపేట ఎస్ఐ రామ్మోహన్ పాల్గొని విద్యార్థులతో కలిసి ప్రజలకు వాహన చోదక నిబంధనలపై స్పష్టమైన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు నాటకాల ద్వారా హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం యొక్క ప్రాముఖ్యతను ప్రదర్శించారు. అలాగే పరిమితికి మించిన వేగంతో వాహనాలు నడపడం, మైనర్లు డ్రైవింగ్ చేయడం, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలు, వాటి వల్ల కుటుంబాలకు జరిగే నష్టాలను కళ్లకు కట్టినట్లు వివరించారు. అనంతరం ఎస్ఐ రామ్మోహన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను విధిగా పాటించినప్పుడే రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని తెలిపారు. వాహనాలు నడిపేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ట్రాఫిక్ నిబంధనలను పాటించి తమ విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అటవీ శాఖ ఆధ్వర్యంలో గంభీరావుపేట మండలం గోరంటాలలో వన మహోత్సవం

గంభీరావుపేట మండలం / ఆగస్టు 25 ప్రజాదివాస్

అటవీ శాఖ ఆధ్వర్యంలో గంభీరావుపేట మండలం గోరంటాలలో మంగళవారం వన మహోత్సవం కింద మెగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై మొక్కలు నాటి ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. అడవులను అందరూ సంరక్షించాలని పిలుపు నిచ్చారు. దీంతో పర్యావరణ పరిరక్షణ సాధ్యమని తెలిపారు. అడవులతోనే వర్షాలు కురుస్తాయని వివరించారు. అటవీ విస్తీర్ణం తగ్గడంతో వన్యప్రాణులు, పక్షుల మనుగడకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. వన్యప్రాణులు ఇండ్లలోకి వస్తున్నాయని పేర్కొన్నారు. అలాగే పర్యావరణ సమస్యలు తలెత్తుతున్నాయని వివరించారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురిసే అవకాశం ఉందని




వివరించారు. జిల్లా మొత్తం లక్ష్యం 8,65,200 కాగా, 6,89, 212 మొక్కలు నాటి.. 79.66 శాతం లక్ష్యం పూర్తి చేశామని వెల్లడించారు. వన మహోత్సవంలో భాగంగా రెండు మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల్లో ప్రతి ఇంటికి మూడు నుంచి ఐదు మొక్కలు పంపిణీ చేస్తామని, అందరూ నాటి సంరక్షించాలని పిలుపు నిచ్చారు. మునగ మొక్కలు నాటాలని, దీంతో ఆరోగ్య పరంగా ఎన్నో లాభాలు ఉన్నాయని వివరించారు. ప్రతి ఇంటికి ఇచ్చిన తడి, పొడి చెత్త బుట్టలను సద్వినియోగం చేసుకోవాలని, ఇంటి నుంచే చెత్తను వేరు చేసి ఇవ్వాలని సూచించారు. ప్లాస్టిక్ కవర్లు వాడటంతో పర్యావరణ ఇబ్బందులు వస్తున్నాయని, అనారోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. మార్కెట్, షాపుకి వెళ్లినప్పుడు బట్ట సంచితో వెళ్లాలని తెలిపారు. ప్రతి ఇంట్లో, అన్ని ఫంక్షన్లలో స్టీల్ ప్లేట్లు, గ్లాసులు వాడాలని పిలుపు నిచ్చారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమురిశెట్టి విజయ, సర్పంచ్ లతిక, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, సిరిసిల్ల ఆర్డీఓ శ్రీధర్ బాబు, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, మిషన్ భగీరథ ఈఈలు అన్వర్, సుమలత, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, ఎంపీడీఓ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

- అదనపు కలెక్టర్ గడ్డం నగేష్
- వివిధ శాఖల అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ కమిటీ సమీక్ష సమావేశం

రాజన్న సిరిసిల్ల జిల్లా / ఆగస్టు 25 ప్రజాదివాస్

మాదక ద్రవ్యాలను నియంత్రించేందుకు, వినియోగం అరికట్టేందుకు, క్షేత్ర స్థాయిలో చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మాదక ద్రవ్యాల వినియోగం, రవాణా నియంత్రణకు చేపడుతున్న చర్యలపై సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ కమిటీ సమావేశం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ నియంత్రణ చర్యలు, వినియోగం అరికట్టడానికి చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు.అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ .. జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేలా నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా యువత డ్రగ్స్ బారిన పడకుండా పాఠశాలలు, కళాశాలలు, గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.మాదక ద్రవ్యాలకు బానిసలైన వారిని గుర్తించి, వారికి అవసరమైన వైద్య చికిత్సతో పాటు కౌన్సెలింగ్ అందేలా సమన్వయంతో చర్యలు చేపట్టాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని డీ-అడిక్షన్ కౌన్సెలింగ్ కేంద్రం ద్వారా



మాదకద్రవ్యాల వినియోగానికి బానిసైన వారికి అవసరమైన వైద్య సేవలు, కౌన్సెలింగ్, మానసిక పరమైన మార్గదర్శకత్వం అందిస్తున్నట్లు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అదనపు కలెక్టర్‌కు వివరించారు.సమావేశంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ హిమశ్రీ , ఎస్బీ డీఎస్పీ వెంకటేశ్వర్లు, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రగిరిలో ఘనంగా వన మహోత్సవం.. పాల్గొన్న ఎంపీడీఓ బింగి కీర్తన

- పచ్చని గ్రామాల నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి: సర్పంచ్ సంజన మహేష్
- వృక్ష సంపదే మన భవిష్యత్తు: గ్రామంలో మొక్కల పంపిణీ

వేములవాడ / ఆగస్టు 25 ప్రజాదివాస్

వేములవాడ అర్బన్ మండలం చంద్రగిరి గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు ప్రాంగణాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి మొక్కలు నాటడంతో పాటు గ్రామ ప్రజలకు ఉచితంగా మొక్కలను



పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీఓ బింగి కీర్తన మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో పచ్చదనానిదే కీలక పాత్ర అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల వద్ద, ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామ సర్పంచ్ ముత్త సంజన మహేష్ మాట్లాడుతూ చెట్లు మానవాళి మనుగడకు అత్యంత ఆవశ్యకమని, మన ఊరును పచ్చని గ్రామాలుగా తీర్చిదిద్దుకోవడం మనందరి బాధ్యత అని తెలిపారు. నాటిన ప్రతి మొక్కనూ మహావృక్షంగా పెంచేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేష్, వార్డు సభ్యుడు సుదర్శన్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత, అంగన్వాడీ టీచర్ పద్మ, వి.ఓ. అధ్యక్షురాలు చంద్రకళ, ఆశా వర్కర్ శంకరవ్వతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నూతన ఎస్సై, ఏఎస్ఐలను ఘనంగా సత్కరించిన కొండాపూర్ సర్పంచ్ గౌతమి ప్రశాంత్

- గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖకు పూర్తి సహకారం: సర్పంచ్
- కొండాపూర్‌ను నేరరహిత గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం: సర్పంచ్ వంకాయల గౌతమి

కోనరావుపేట మండలం / ఆగస్టు 25 ప్రజాదివాస్

కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామ సర్పంచ్ వంకాయల గౌతమి ప్రశాంత్ ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై రామ్మోహన్, ఏఎస్ఐ ఎల్లా గౌడ్‌లను మర్యాదపూర్వకంగా కలసి మంగళవారం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వంకాయల గౌతమి ప్రశాంత్ మాట్లాడుతూ.. గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు పోలీస్ శాఖతో గ్రామ పంచాయతీ పూర్తి స్థాయిలో సహకరిస్తుందని తెలిపారు. కొండాపూర్ గ్రామాన్ని నేరరహితంగా, ప్రశాంత వాతావరణంలో ఉంచేందుకు క్రమం తప్పకుండా పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించాలని కోరారు. ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండేలా అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు, పోలీసులు సమన్వయంతో పనిచేస్తే గ్రామంలో



శాంతిభద్రతలు మరింత మెరుగవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మొక్కలు నాటుదాం... పర్యావరణాన్ని కాపాడుదాం..!వీర్నపల్లి మండల గ్రామాల్లో పండుగ వాతావరణంలో వన మహోత్సవం

- వన మహోత్సవంలో ప్రజలతో కలిసి మొక్కలు నాటిన సర్పంచులు

వీర్నపల్లి మండలం / ఆగస్టు 25 ప్రజాదివాస్



రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వన మహోత్సవం2026 కార్యక్రమం ఘనంగా జరిగింది. “మొక్కలు నాటుదాం... పర్యావరణాన్ని కాపాడుదాం” అనే నినాదంతో గ్రామాల సర్పంచులు ప్రజలతో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ, మనిషి జీవించడానికి ఆక్సిజన్ అత్యంత అవసరమని, ఆక్సిజన్‌ను అందించి ప్రాణాలను కాపాడేది చెట్టేనని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు.వన మహోత్సవం సందర్భంగా గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొన్నదని, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని మొక్కల పెంపకంపై అవగాహన పెంపొందించుకున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, పాలకవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, యువత, గ్రామస్థులు పాల్గొన్నారు.

# వీర్నపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 80 గ్రాముల గంజాయి స్వాధీనం... ఒకరు అరెస్ట్

వీర్నపల్లి ఆగస్టు 25 ప్రజాదివాస్




రాజన్న సిరిసిల్ల జిల్లా, ఎల్లారెడ్డిపేట సర్కిల్ పరిధిలోని వీర్నపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు.సోమవారం అందిన విశ్వసనీయ సమాచారం మేరకు ఎల్లారెడ్డిపేట సీఐ శ్రీ ఓ. వెంకటేష్ పర్యవేక్షణలో, వీర్నపల్లి ఎస్ఐ వి. లక్ష్మణ్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది పల్లె ప్రకృతి వనం వద్దకు వెళ్లి పరిశీలించగా అక్కడ అనుమానాస్పదంగా ఉన్న చవాన్ విజయ్ కుమార్, వయస్సు 19 సంవత్సరాలు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా, అతని వద్ద 80 గ్రాముల గంజాయి లభించిందనీ, అలాగే గంజాయి వినియోగానికి ఉపయోగించే ఆరు ఖాళీ పేపర్ రోల్స్, ఒక హీరో హోండా ప్యాషన్ ప్లస్ మోటార్ సైకిల్ ఒక రెడ్మీ మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారనీ ఎస్సై తెలిపారు.ఈ ఘటనపై వీర్నపల్లి పోలీస్ స్టేషన్‌లో జతీ.చీశీ.96/2026, ఖ/హవఎ. 8(ఎ) తీ/ష 20(ఎ)(అఅ)(గూ) చీణూూ-ూూష్-1985 కింద కేసు నమోదు చేసి, నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టు ముందు హాజరు పరిచయం అన్నారు. సందర్భంగా ఎల్లారెడ్డిపేట సీఐ ఓ. వెంకటేష్ మాట్లాడుతూ, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, గంజాయి ఇతర మత్తు పదార్థాల గురించి ఎలాంటి సమాచారం ఉన్న పోలీసు లకు తెలియజేయాలని, గంజాయి అక్రమ రవాణా, విక్రయం వినియోగంపై పోలీసులచే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సి ఐ ఎస్సై లక్ష్మణ్ వారి సిబ్బందిని ఈ సందర్భంగా అభినందించారు.

# హన్మాజీపేటలో ఘనంగా వన మహోత్సవం: మొక్కలు నాటిన సర్పంచ్ జంకె మధు

- పచ్చదనంతోనే ఆరోగ్యకరమైన భవిష్యత్తు: సర్పంచ్ పిలుపు

వేములవాడ ఆగస్టు 25 / ప్రజాదివాస్



వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు ప్రాంగణాల్లో ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు కలిసి పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జంకె మధు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని తెలిపారు. గ్రామంలో పచ్చదనం పెంపొందించడం ద్వారానే ఆరోగ్యకరమైన వాతావరణాన్ని సాధించవచ్చని పేర్కొన్నారు. కేవలం మొక్కలు నాటడంతో సరిపెట్టకుండా, వాటిని క్రమం తప్పకుండా సంరక్షించే బాధ్యతను గ్రామస్తులందరూ తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఊరిని పచ్చదనంతో నింపేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు.

# ప్రైవేటుకు దీటుగా సర్కారు బడులు

**దమ్మపేటలో నేను సైతం చేయూత - విద్యా యాత్ర (మన ఎం ఎల్ ఏ - మన బడి)మల్లారం ఎంపీపీఎస్ పాఠశాలలో విద్యా నాణ్యతను పరిశీలించి, అభివృద్ధి పనులకు నిధులు కేటాయించిన ఎమ్మెల్యే జారె**



ప్రజాదివాస్
అశ్వారావుపేట నియోజకవర్గం, దమ్మపేట మండల పరిధిలోని మల్లారం గ్రామంలో 'నేను సైతం చేయూత' కార్యక్రమంలో భాగంగా విద్యా యాత్ర -మనఎం ఎల్ ఏ - మన బడి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారం గ్రామంలోని ఎంపీపీఎస్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల విద్యా విధానాన్ని, అభ్యసన నైపుణ్యాలను మరియు విద్యా నాణ్యతను నిశితంగా పరిశీలించారు. అనంతరం విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచడానికి ఉపాధ్యాయులకు పలు ముఖ్యమైన సూచనలు చేశారు.పాఠశాల పరిసరాలను క్షుణ్ణంగా తనిఖీ చేసిన ఆయన, విద్యార్థుల భద్రత దృష్ట్యా తక్షణమే ప్రహరీ గోడ నిర్మాణాన్ని శాంక్షన్ చేయడంతో పాటు పాఠశాల భవన అత్యవసర మరమ్మతుల రిపేర్ వర్క్స్ కోసం ప్రత్యేక గ్రాంట్ కేటాయించారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక వసతులు అందించడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్యే ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో దమ్మపేట సర్పంచ పగడాల రమాదేవి రాంబాబు ,స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు...

# కంటి దానం.. మరొకరి జీవితంలో వెలుగులు..

**-కంటి దానంపై అవగాహన కల్పిస్తూ కామారెడ్డిలో ఘనంగా ర్యాలీ**

ప్రజాదివాస్
మరణానంతరం కంటి దానం చేసి మరొకరి జీవితంలో వెలుగులు నింపాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జె. వెంకటి పిలుపునిచ్చారు. కంటి దానంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 8 వరకు నిర్వహిస్తున్న కంటి దాన పక్షోత్సవాల్లో భాగంగా మంగళవారం కామారెడ్డిలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.కామారెడ్డి ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నుంచి ప్రారంభమైన ర్యాలీ ప్రధాన మార్గాల మీదుగా కామారెడ్డి రైల్వే స్టేషన్ వరకు కొనసాగింది. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ప్రభుత్వ వైద్యులు, నర్సింగ్, పారా మెడికల్ సిబ్బంది, ఏ.ఎన్.ఎం. లు, ఆశా కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కంటి దానం ప్రాముఖ్యతను తెలియజేస్తూ నినాదాలు చేస్తూ ప్రజల్లో చైతన్యం కల్పించారు.మరణానంతరం ఇద్దరికి చూపునిచ్చే అవకాశం ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డాక్టర్ జె. వెంకటి మాట్లాడుతూ.. కంటి దానం అనేది ఒక వ్యక్తి మరణానంతరం కూడా మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపే గొప్ప మానవతా సేవ అని అన్నారు. చూపు కోల్పోయిన కొంతమందికి కార్నియా మార్పిడి ద్వారా దృష్టిని పునరుద్ధరించే అవకాశం ఉంటుందని తెలిపారు.కంటి దానం విషయంలో





ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించుకోవాలని సూచించారు. కంటి దానం చేయాలనే సంకల్పాన్ని కుటుంబ సభ్యులకు ముందుగానే తెలియజేయడం ఎంతో ముఖ్యమన్నారు. మరణం సంభవించిన వెంటనే సంబంధిత కంటి బ్యాంకు లేదా అధీకృత ఆరోగ్య సంస్థకు సమాచారం అందించడం ద్వారా కంటి సేకరణ ప్రక్రియకు సహకరించవచ్చని తెలిపారు.అపోహలు వీడి.. అవగాహన పెంచుకోవాలి కంటి దానం శాస్త్రీయంగా, వైద్యపరమైన నిబంధనలకు అనుగుణంగా నిర్వహించే ప్రక్రియ అని డీఎంహెచ్ఓ స్పష్టం చేశారు. కంటి దానం చేయాలనే ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ అధీకృత కంటి బ్యాంకులు, సంబంధిత వైద్య సంస్థల ద్వారా సరైన సమాచారాన్ని తెలుసుకోవాలని సూచించారు.కంటి దానంపై ప్రతి కుటుంబంలో చర్చ జరగాలని, కుటుంబ సభ్యుల సహకారం, సమయానుకూల సమాచారం, వైద్య సిబ్బంది సమన్వయం కంటి సేకరణలో కీలకమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆశా కార్యకర్తలు, ఏ.ఎన్.ఎం. లు, ఇతర ఫ్రంట్‌లైన్ ఆరోగ్య సిబ్బంది ద్వారా కుటుంబ స్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఆకట్టుకున్న అవగాహన నినాదాలు ర్యాలీలో పాల్గొన్న వారు "కంటి దానం చేయండి అంధుల జీవితాల్లో వెలుగులు నింపండి", "మరణానంతరం కంటి దానం మహోన్నత మానవతా సేవ", "మీ కళ్లతో మరో ఇద్దరి జీవితాలకు చూపునివ్వండి", "కంటి దానం జీవితాంతం గుర్తుండే దానం", "చూపును పంచండి వెలుగును పెంచండి" అంటూ నినాదాలు చేశారు.కంటి దాన పక్షోత్సవాలను కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా ప్రజల్లో శాశ్వతమైన సామాజిక చైతన్యం తీసుకువచ్చే ఉద్యమంగా ముందుకు తీసుకెళ్లాలని డాక్టర్ జె. వెంకటి పిలుపునిచ్చారు.ప్రముఖుల పాల్గొనడం ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ఆర్ఎంఓ డాక్టర్ రవీందర్ గౌడ్, డాక్టర్ స్వప్న (ఆప్తాలమాలజిస్ట్), డాక్టర్ రాజు (ఏవో), డాక్టర్ చందన ప్రియా, ఐ.ఎం.ఏ. అధ్యక్షుడు డాక్టర్ మల్లికార్జున్, రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షుడు రాజన్న, లైన్స్ క్లబ్ అధ్యక్షుడు ప్రదీప్ కుమార్, గంగాధర్, లింబాద్రి హరికిషన్, రవీందర్, రంజిత్, మహేందర్ రెడ్డి, వేణుగోపాల్, చెలపతి, విఠల్ రావు, శ్రీనివాస్ రెడ్డి, శ్యామల, రవి, రమణ, గణేష్ తదితరులు పాల్గొన్నారు. వర్డ్, సఖి, వివిధ ఎన్జీవో ప్రతినిధులు కూడా ర్యాలీలో పాల్గొన్నారు."మన జీవితం ముగిసినా.. మన కళ్ల ద్వారా మరొకరి జీవితంలో వెలుగు కొనసాగవచ్చు. కంటి దానం ద్వారా మరొకరికి చూపు ప్రసాదిద్దాం" అనే సందేశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లారు.
9

# హుస్సేన్ నాయక్‌కు ఘన స్వాగతం పలికిన సీతారాం నాయక్

ప్రజాదివాస్
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:బీజేపీ సీనియర్ జిల్లా నాయకులు భూక్యా సీతారాం నాయక్ నివాసానికి జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్



సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ విచ్చేశారు.ఈ సందర్భంగా బంజారా మాజీ సర్పంచ్ భూక్యా దివ్యశ్రీ ఆధ్వర్యంలో హుస్సేన్ నాయక్ కి ఘన స్వాగతం పలికారు. అనంతరం సీతారాం నాయక్ వ్యక్తిగత కార్యాలయంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు శాలువాలతో సత్కరించి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా హుస్సేన్ నాయక్ గారు మాట్లాడుతూ, చిన్న వయస్సులోనే గతం లో బంజారా సర్పంచ్‌గా విజయం సాధించిన భూక్యా దివ్యశ్రీని అభినందించారు. భవిష్యత్‌లో ఆమె మంచి ప్రజాప్రతినిధిగా ఎదిగి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు.అనంతరం బీజేపీ నాయకులతో ఆయన సమావేశమై గిరిజనుల సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పొనిశెట్టి వెంకటేశ్వర్లు, బిజ్జం శ్రీనివాస రెడ్డి, బీరకా సాయి, వెంకన్న, హరిచంద్ర నాయక్, జానకిరామ్, భూక్యా వెంకటేష్, బాలు నాయక్, బానోత్ వెంకటేష్ రహీం తదితరులు గ్రామ పెద్దలు రాష్ట్ర జిల్లా మండల నాయకులు కార్యకర్తలు వర్డ్ నెంబర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# యంగ్ ఇండియా పాఠశాలను జిల్లా కేంద్రంలోనే ఏర్పాటు చేయాలి..

**-విద్యా సంస్థలను దూర ప్రాంతాల్లో ఏర్పాటు చేసి విద్యార్థులకు ఇబ్బందులు కలిగించవద్దు**

**-టీఎన్ఎస్ఎఫ్, టీజేఎస్, విద్యార్థి సంఘాల డిమాండ్**

ప్రజాదివాస్
కామారెడ్డి నియోజకవర్గానికి కేటాయించిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల, ఏటీసీ (అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్) లను కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూముల్లోనే ఏర్పాటు చేయాలని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు, టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు కుంబాల లక్ష్మణ్ యాదవ్, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు వినయ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలో ఇప్పటికే విద్యార్థులకు అనుకూలంగా రవాణా సదుపాయాలు, మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల, ఏటీసీ వంటి ప్రతిష్టాత్మక విద్యా సంస్థలను రవాణా, మౌలిక వసతులు లేని దూర ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూముల్లో ఈ విద్యా సంస్థలను ఏర్పాటు చేస్తే జిల్లా కేంద్రంలోని వేలాది మంది విద్యార్థులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. గతంలో విద్యా సంస్థల ఏర్పాటుకు డిగ్రీ కళాశాల భూముల రిజిస్ట్రేషన్ సమస్యగా ఉండేదని, ప్రస్తుతం కళాశాల పేరుపై భూములు ఉన్నప్పటికీ వాటిని వినియోగించకుండా దూర ప్రాంతాల్లో విద్యా సంస్థలను ఏర్పాటు చేయడంలో ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు.విద్యా సంస్థలు ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో రైతులు ఇచ్చిన భూములను నిరుపయోగంగా ఉంచడం వల్ల విద్యార్థులకు నష్టం జరుగుతుందని అన్నారు.



ప్రభుత్వం వెంటనే స్పందించి యంగ్ ఇండియా పాఠశాల, ఏటీసీని కామారెడ్డి జిల్లా కేంద్రంలోనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.విద్యా సంస్థలు జిల్లా కేంద్రానికి వచ్చే వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని, ఈ విషయంలో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు సహకరించాలని కోరారు. సమస్య పరిష్కారం కాకపోతే భవిష్యత్‌లో నిరవధిక దీక్షలు చేపడతామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు వినయ్, రాజు, సందీప్, సతీష్, మధు, రాహుల్, నవనీత్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

**- డా.పెసరు విజయచందర్ రెడ్డి**

ప్రజాదివాస్
విద్యార్థుల న్యాయమైన హక్కుల కోసం, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ బీజేపీ రాష్ట్ర



అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు చేపట్టిన "ఫీజు బకాయి బీజేపీ లడాయి" 48 గంటల నిరాహార దీక్షకు బీజేపీ రాష్ట్ర నాయకులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జీ డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి పాల్గొని సంఘీభావం తెలిపారు.

# 7.437 పోలీసు ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ యువత సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్

ప్రజాదివాస్
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీసు ఉద్యోగాల కొరకు ప్రయత్నించే అభ్యర్థులకు ఉచిత సెమీ రెసిడెన్షియల్ కోచింగ్, 7,437 పోలీసు ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ యువత సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీసు శాఖలోని సివిల్, ఏఆర్, టీజీఎస్పీ విభాగాలతో పాటు ఎస్పీఎఫ్ (ఙ్రాఖీ), జైళ్ల శాఖ (ఞాతీఉంశీఅం) మరియు ఫైర్ (ఖీఉతీవ) విభాగాల్లో సుమారు 7,437 ఖాళీల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నిరుద్యోగ యువతకు పోలీసు ఉద్యోగాల సాధనలో తోడ్పడేందుకు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఉచిత సెమీ రెసిడెన్షియల్ కోచింగ్ నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ వెల్లడించారు. జిల్లాలోని పేద, గ్రామీణ, గిరిజన మరియు మారుమూల ప్రాంతాలకు చెందిన యువతీ, యువకులకు నాణ్యమైన శిక్షణ అందించి





పోలీసు ఉద్యోగాలకు సిద్ధం చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు.ఈ కోచింగ్‌లో భాగంగా అనుభవజ్ఞులైన అధ్యాపకులచే రాత పరీక్షలకు సంబంధించిన శిక్షణతో పాటు, పోలీసు అధికారుల పర్యవేక్షణలో ఫిజికల్ ట్రైనింగ్ ఉచితంగా అందించబడుతుందని తెలిపారు. అభ్యర్థులకు మధ్యాహ్న భోజన వసతి కూడా కల్పించబడుతుందని చెప్పారు.పోలీసు శాఖలో చేరాలనే ఆసక్తి ఉన్న అభ్యర్థులు 26-08-2026 నుండి 31-08-2026 వరకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఇవ్వబడిన దరఖాస్తు ఫారాన్ని పూర్తి వివరాలతో నింపి, విద్యార్హతలకు సంబంధించిన స్టడీ సర్టిఫికెట్లు మరియు ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులను జతచేసి సమర్పించాలని సూచించారు. మహిళా అభ్యర్థులు కూడా ఈ అవకాశాన్ని తప్పకుండా వినియోగించుకోవాలని కోరారు.కోచింగ్ కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల సంఖ్య అధికంగా ఉండే అవకాశం ఉన్నందున, అర్హులైన మరియు ప్రతిభావంతులైన అభ్యర్థులను పారదర్శకంగా ఎంపిక చేసేందుకు 06-09-2026 (ఆదివారం) నాడు కొత్తగూడెం, పాల్వంచ, ఇల్లందు, భద్రాచలం మరియు మణుగూరు పట్టణాలలో ప్రత్యేక స్క్రీనింగ్ టెస్ట్ (అర్హత పరీక్ష) నిర్వహించబడుతుందని తెలిపారు.స్క్రీనింగ్ టెస్ట్‌లో అర్హత సాధించిన అభ్యర్థులకు కోచింగ్ ప్రారంభ తేదీ, శిక్షణా కేంద్రం మరియు ఇతర పూర్తి వివరాలను అధికారికంగా మీడియా ద్వారా ప్రకటిస్తామని వెల్లడించారు. సమాచారం కొరకు ఎస్బి శ్రీశ్రీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మొబైల్ నెంబర్ 8712682013 సంప్రదించవలసినదిగా తెలియజేశారు.

# సీనియర్ న్యాయవాది మండదపు రాజేంద్ర ప్రసాద్ కు ఘన సన్మానం..

ప్రజాదివాస్

దమ్మపేట కోర్టు సాధనలో విశేష కృషి చేసిన సీనియర్ న్యాయవాది మండదపు రాజేంద్రప్రసాద్‌కు ఘన సన్మానం "ప్రజలకు న్యాయం అందుబాటులో ఉండాలి... న్యాయస్థానం ప్రజల చెంతకు రావాలి" అనే సంకల్పంతో దమ్మపేటలో న్యాయస్థానం ఏర్పాటుకు అవిశ్రాంతంగా కృషి చేసిన సత్తుపల్లి సీనియర్ న్యాయవాది, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మండదపు రాజేంద్రప్రసాద్ ని దమ్మపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. దమ్మపేట ప్రాంత ప్రజలు తమ న్యాయపరమైన సమస్యల పరిష్కారం కోసం కొత్తగూడెం వెళ్లాల్సి రావడం, అశ్వారావుపేట నుంచి కొత్తగూడెం వరకు సుమారు 100 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి రావడం వల్ల ముఖ్యంగా పేదలు, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఈ పరిస్థితిని గుర్తించిన మండదపు రాజేంద్రప్రసాద్ "నా



ప్రాంత ప్రజలకు న్యాయం కోసం ఇంత దూరం వెళ్లాల్సిన పరిస్థితి ఉండకూడదు... న్యాయస్థానం ప్రజలకు మరింత చేరువలో ఉండాలి" అనే దృఢ సంకల్పంతో దమ్మపేటలో కోర్టు ఏర్పాటు కోసం కృషి ప్రారంభించారు. కోర్టు ఏర్పాటుకు చేసిన ఈ ప్రయత్నంలో ఆయన ఎన్నో కష్టాలు, అవరోధాలు, అవమానాలను ఎదుర్కొన్నప్పటికీ ఎక్కడా వెనుకడుగు వేయలేదు. ప్రజల ప్రయోజనమే లక్ష్యంగా, తన ప్రాంత ప్రజలకు న్యాయాన్ని మరింత చేరువ చేయాలనే తపనతో నిరంతరం కృషి చేశారు. ఎన్నో సంవత్సరాలుగా చేసిన ఆయన కృషి, పట్టుదల, న్యాయవ్యవస్థ పట్ల ఉన్న అంకితభావం ఫలితంగానే దమ్మపేటలో న్యాయస్థానం ఏర్పాటుకు మార్గం సుగమమైంది. ఈ ప్రాంత ప్రజలకు న్యాయం అందుబాటులోకి రావడంలో ఆయన చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి. ఈ విశిష్టమైన సేవలను గుర్తిస్తూ దమ్మపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గొంది మురళీమోహన్ ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ సభ్యులు మండదపు రాజేంద్రప్రసాద్ ని ఘనంగా సత్కరించి, ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ డాక్టర్ బి. భవాని గారు, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ లక్కినేని నరేంద్రబాబు, వైస్ ప్రెసిడెంట్ శ్యాం సుధాకర్, సత్తుపల్లి సీనియర్ న్యాయవాది, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ టి. ఆడమ్స్, న్యాయవాదులు తుమ్మ రాంబాబు, దారా మాధవరావు, కాలం సంధ్యారాణి, సంజయ్, భవాని కృష్ణ యాదవ్, ఉదయ్ కుమార్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# హిందీ భాషాభివృద్ధికి ప్రత్యేక చర్యలు..



ప్రజాదివాస్

పాఠశాలల్లో హిందీ భాషాభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జిల్లా హిందీ ఫోరం అధ్యక్షుడు ఇంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి సహిందర్‌నాథ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు జిల్లా విద్యాశాఖ అధికారి మల్లికార్జున్‌ను మర్యాదపూర్వకంగా కలిసి హిందీ భాషాభివృద్ధికి చేపట్టనున్న కార్యక్రమాలపై చర్చించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేలా రాబోయే హిందీ దివస్ కార్యక్రమాన్ని జిల్లాలోని హిందీ భాష ఉపాధ్యాయులందరి సహకారంతో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించి వారి ప్రతిభను ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు. అలాగే పదో తరగతి విద్యార్థులకు పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేలా జిల్లా హిందీ ఫోరం ఆధ్వర్యంలో ప్రత్యేకంగా స్టడీ మెటీరియల్ అందించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి మల్లికార్జున్ హిందీ ఫోరం బాధ్యులను అభినందించారు. హిందీ బోధనలో మరింత మెరుగైన నైపుణ్యాలను ప్రదర్శించి, విద్యార్థులు హిందీ భాషలో రాణించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల భాషా నైపుణ్యాల అభివృద్ధికి హిందీ ఫోరం ముందుకు రావడం అభినందనీయమని అన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి), పాల్వంచలో ఇన్ఫోగ్రాఫిక్ స్టడీ మెటీరియల్ ప్రారంభోత్సవం

ప్రజాదివాస్

పాల్వంచ .ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి), పాల్వంచలోని హిందీ విభాగం, విద్యార్థుల కోసం రూపొందించిన వినూత్న "ఇన్ఫోగ్రాఫిక్ స్టడీ మెటీరియల్" ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. పి. పద్మ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బోధనా సిబ్బంది, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు. హిందీ భాష మరియు సాహిత్యానికి సంబంధించిన దృశ్యపరంగా సమృద్ధిగా రూపొందించిన అధ్యయన సామగ్రిని విద్యార్థులకు సులభంగా, క్రమబద్ధంగా అందుబాటులోకి తీసుకురావడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం. ఇన్ఫోగ్రాఫిక్ స్టడీ మెటీరియల్ ప్రముఖమైన హిందీ పాఠ్య విషయాలను ఆకర్షణీయమైన, సంక్షిప్తమైన దృశ్య రూపంలో అందించే విధంగా ప్రత్యేకంగా రూపొందించబడింది. ఇందులో రచయితలు, కవుల పరిచయాలు, సారాంశాలు, ముఖ్యమైన భావనలు, కీలక అంశాలు, వివరణలు, సాహిత్య లక్షణాలు, చార్టులు, చిత్రాలు మరియు పరీక్షలకు ఉపయోగపడే అంశాలు మిళితమై ఉన్నాయి. ఈ సందర్భంగా మాట్లాడిన కళాశాల ప్రిన్సిపాల్, హిందీ విభాగం వినూత్న మరియు ఐసీటీ ఆధారిత బోధన,అభ్యసన పద్ధతులను అవలంబించి, ఆచరించి నందులకు అభినందనలు తెలిపారు. డిజిటల్ వేదికల ద్వారా అధ్యయన వనరులను విద్యార్థులకు సులభంగా అందుబాటులోకి తీసుకురావడం యొక్క ప్రాముఖ్యతను ప్రిన్సిపాల్ వివరించారు. అలాగే, హిందీ శాఖ అధిపతి డా. టి. అరుణ కుమారిని ఇటువంటి వినూత్న విద్యా కార్యక్రమాలను కొనసాగించాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమం లో కొ ఆర్డినేటర్ డా. జె మాధవి, లైబ్రేరియన్డా. బి. కొండలరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు. హిందీ విభాగం అధిపతి డా. టి.



అరుణ కుమారి ఈ అధ్యయన సామగ్రి విద్యార్థులు సులభంగా వినియోగించుకోవచ్చు అని తెలిపారు. ఉన్నత విద్యలో నాణ్యతా వృద్ధి, ఐసీటీ సమన్వయం మరియు సమర్థవంతమైన బోధన పద్ధతులకు ఇన్ఫోగ్రాఫిక్ స్టడీ మెటీరియల్ వంటి వినూత్న డిజిటల్ వనరులు గణనీయంగా దోహదపడగలవని పలువురు తమ సందేశంలో అన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు..

**–జిల్లాలో 38 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 5 మందికి ఒకరోజు జైలు శిక్ష రూ.40,700 జరిమానా**

ప్రజాదివాస్



రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రజల భద్రతే లక్ష్యంగా కామారెడ్డి జిల్లా పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టారు. జిల్లాలో మొత్తం 38 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో శిక్షలు విధించగా, వారికి కలిపి రూ.40,700 జరిమానా విధించారు. అలాగే మద్యం సేవించి వాహనం నడిపిన 5 మందికి ఒకరోజు జైలు శిక్ష విధించినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం అధికంగా ఉంటుందని అన్నారు. మద్యం సేవించి వాహనం నడిపే వ్యక్తితో పాటు ఇతర వాహనదారులు, ప్రయాణికుల ప్రాణాలకు కూడా ముప్పు ఏర్పడుతుందని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడిపే వారిపై చట్టపరమైన చర్యలతో పాటు జైలు శిక్షలు కూడా తప్పవని ఎస్పీ స్పష్టం చేశారు. ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపకుండా బాధ్యతగా వ్యవహరించాలని, రోడ్డు భద్రతా నిబంధనలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలని సూచించారు. "మద్యం సేవించి వాహనం నడపవద్దు.. మీ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడండి" అని కామారెడ్డి జిల్లా పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# శ్రమిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించొచ్చు నీలం మధు ముదిరాజ్

**– సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్సెస్ పరీక్షలో అసిస్టెంట్ కమాండెంట్ ఉద్యోగానికి ఎంపికైన భాస్కర్ కు సన్మానం..**

**– గతంలో తన కోచింగ్ కు సాయం చేసిన నీలం మధుకు ధన్యవాదాలు తెలిపిన భాస్కర్.**

ప్రజాదివాస్

విద్యార్థులు కష్టపడి చదువుకుని శ్రమిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించొచ్చు అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ పిలుపునిచ్చారు. నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండలం, పోమ్యా నాయక్ తండాకు చెందిన ధారావత్ భాస్కర్ యుపిఎస్సి నిర్వహించిన 'సెంట్రల్ ఆర్మ్డ్



పోలీస్ ఫోర్సెస్' పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, అసిస్టెంట్ కమాండెంట్ ఫలితాల్లో దేశంలోనే 58వ ర్యాంక్, ఎస్టీ కేటగిరీ విభాగంలో ఆల్ ఇండియా 1వ ర్యాంక్ సాధించారు. గతంలో భాస్కర్ కోచింగ్ నిమిత్తం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పుడు నీలం మధు ముదిరాజ్ అతనికి సహాయం అందించడమే కాకుండా, శిక్షణ సమయంలోనూ నిరంతరం ప్రోత్సహించి చేయూతనందించారు. ఉన్నత ఉద్యోగానికి ఎంపికైన అనంతరం ధారావత్ భాస్కర్, మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ ను తన కార్యాలయంలో కలిసి తనకు అందించిన సహాయ సహకారాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి సత్కరించారు . ఈ సందర్భంగా భాస్కర్ పట్టుదల, కష్టపడే తత్వాన్ని నీలం మధు అభినందిస్తూ అతడిని శాలువాతో సన్మానించారు. అనంతరం నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతానికి చెందిన యువకుడు పట్టుదలతో చదివి కేంద్ర ప్రభుత్వంలో అసిస్టెంట్ కమాండెంట్ లాంటి ఉన్నత స్థాయి ఉద్యోగం సాధించడం ఎంతో గర్వకారణమని, నేటి యువతకు భాస్కర్ ఆదర్శమని కొనియాడారు. భవిష్యత్తులో భాస్కర్ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు.

# పర్యావరణ పరిరక్షణ కు ప్రతీ ఒక్కరూ విధిగా మొక్కలను నాటాలి

**– పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి**

ప్రజాదివాస్



మంగళవారం గీసుగొండ మండలం కొమ్మాల గ్రామంలో వన మహోత్సవంలో భాగంగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ కు ప్రతీ ఒక్కరూ విధిగా మొక్కలను నాటాలని, నాటిన మొక్కలను సంరక్షించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. వాతావరణం సమతుల్యంగా ఉండాలంటే,సరైన సమయంలో వర్షాలు పడాలంటే ప్రతీ ఒక్కరూ మొక్కలను నాటాలని పిలిపునిచ్చారు.

# అవార్డు గ్రహీత కొత్త సుమలతకు ఘన సన్మానం

ప్రజాదివాస్

ఆత్మకూర్ మండలంలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన కొత్త సుమలత గ్రామీణ కళా రంగంలో తన నైపుణ్యత చాటుకున్నందుకు కు తన ప్రతిభను గుర్తించి ఇటీవలే రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ సకల కళా సాంస్కృతిక మండలి ఆధ్వర్యంలో అవార్డు అందజేశారు గ్రామీణ కళాకారి ని కి అవార్డు అందుకున్న కొత్త సుమలతను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దాపురం గ్రామ సర్పంచ్ ఎలుకటి రవి, ఉపసర్పంచ్ జిల్లపెల్లి కుమారస్వామి, గ్రామ కార్యదర్శి, వార్డు సభ్యులు పాల్గొని కొత్త సుమలతను అభినందించారు. ఈ సందర్భంగా ఆమెకు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

